# Pattu Jyothi

# పట్టుజ్యోతి

తెలుగు & ఇంగ్లీష్ మాస పత్రిక

Vol. 18, Issue No. 2 | E-mail : pattujyothi67@yahoo.com | Agust 2015

Postal Regn. No.H/SD/297/15-18 | Postal Regn. No.70432/1998 | Price : 50 Paisa


## మన జాతి వైభవం

మన జాతి వైభవాన్ని మన పెద్దలు వ్రాసిన వ్యాసాలు ఈ సంచికతో ప్రారంభమై ఇటుపై ప్రతి నెల మీకు అందజేస్తాము.

మన జాతీయులలో చైతన్యం పురిగొల్పి ఉత్సాహవంతుల్ని చేసి, ప్రగతి పథం వైపు నడవడానికి 1999వ సం॥లో పట్టుజ్యోతి మాస పత్రిక తెలుగు, ఇంగ్లీషులలో మన సంఘం వారు ప్రచురిస్తున్నారు. మన ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ శ్రీశ్రీశ్రీ చిన్నజీయరు స్వామి వారు మానవుల శరిరాన్ని అందంగాను, వాతవరణమునకు రక్షణగాను పట్టువస్త్రాలు తయారుచేసి, మానవ జాతికి అందించే శక్తి భగవంతుడు పట్టుశాలీలకు ప్రసాదించాడని, వారు విద్యారంగంలోను, సాంఘీకంగా ఆర్థికంగా, రాజకీయముగా ఎదగడానకి "పట్టుజ్యోతి" పత్రిక కృషి చేయాలని ఆశీస్సులు అందించారు.

మనం మన గ్రామాలలో చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు మన పత్రికకు పంపి, మన కులస్థులకు ఇంటర్నెట్ (అంతర్జాలం)లో అనేక విషయాలు తెలుసుకొనుచున్నారు, అయినప్పటికి పత్రికల ప్రాధాన్యత ఏ మాత్రం తగ్గలేదు. ప్రజాభిప్రాయాన్ని పత్రికలు మూల మూలలకు తీసుకొని వెల్తున్నాయి. ఆంధ్రప్రశ్ రాష్ట్ర విభజన తదుపరి అనేకమైన దినపత్రికలు కొత్తగా రావడమే ఇందుకు తార్కాణం. మనం మన పత్రికను ప్రోత్సహించి, మన జాతిని అభివృద్ధి పథంలో నడిపిద్దామా ?

మన యువకులు ఉన్నత విద్యారంగంలో రానించడానికి త్వరలో కోటి రూపాయలు విధ్యానిదిని ఏర్పరచుటకు శ్రీ జల్లేపల్లి గిరిధర రావు గారు, శ్రీకాకుళం జిల్లా పట్టుశాలి సంఘం అధ్యక్షులు కృషి చేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి శ్రీ హరిబాబు గారు తెలియపరిచినారు. శ్రీ గిరిధర్ గారు శ్రీకాకుళం నగరంలో పట్టుశాలి భవనం అందంగా రూపు దిద్దుకోవడానికి చాలా కృషి చేశారు. మన జాతీయులందరూ మన యువతను ముందుకు నడిపిద్దాం!

**– ఎ. సత్యనారాయణ మూర్తి, విశ్రాంతి సంపాదకుడు**

## పట్టుశాలి కులావిర్భావము

మన హిందూదేశ మందుగల చప్పన్న దేశాలలో అనగా 56 దేశాలలో సౌరాష్ట్రదేశ మొకటి. అచ్చట నివసించు బ్రాహ్మణు సౌరాష్ట్ర బ్రాహ్మణులనబడు దురు. ఒరిస్సా దేశములోనున్న బ్రాహ్మణుల ఒరియా బ్రాహ్మణు లనబడుదురు. ఆంధ్రదేశములో నివసించు బ్రాహ్మణులు ఆంధ్రబ్రాహ్మణు లనబడుదురు. అట్లే సౌరాష్ట్ర దేశమందు నివసించు బ్రాహ్మణులు సౌరాష్ట్ర బ్రాహ్మణు లనబడుదురు. పూర్వకాలములో రాజులవద్ద అమాత్యులుగా బ్రాహ్మణులు పనిచేయుట వాడుక కలదు. ఈకాలములో కూడా చీకటికోట-ధారాకోట వగైరా పట్టణములలో మన పట్టుశాలి కులస్థులైన బొయిరాణి గ్రామస్థులు శ్రీ కట్టి రఘునాధపాత్రోగారు, సోంపేట గ్రామస్థులు దున్న కేశవరావుగారు వగైరావారు రాజా స్థానములలో ప్రధానులుగా పనిచేసరి. వారి అనుభవ జ్ఞాన సలహాలకు మెచ్చి ఆరాజులు వారికి "పాత్రో"లు అను గౌరవబిరుదుల నొసంగి సత్కరించియుండిరి.

సౌరాష్ట్ర బ్రహ్మణులైనవారు పట్టుశాలీలని పిలువబడుటకు కారణమేమనగా; కాలాంతరమున తమ్ము పోషించు రాజులు లేనందున ఉదరపోషణార్థమై అనేకులనేక వృత్తులను చేపట్టిరి. కొందరు గవర్నమెంటు వారి ఆఫీసులలో ఉద్యోగములు చేయుట, కొందరు వ్యవసాయములు చేయుట, కొందరు బట్టలు ఏయుట మొదలగు వృత్తులను చేపట్టి "బ్రతికినదే ఊరు-మానినదే మందు" అనినట్లుగాయితర దేశాలకు వలసపోయిరి. కాలక్రమేణా సంధ్యావందనాది క్రియలు , వేదశాస్త్రది గ్రంథపారాయణలు సన్నగిల్లి నవి. ఆరోజులో పట్టుబట్టలు నేయు సౌరాష్ట్ర బ్రాహ్మ ణులు "పట్టుశాలీలు" అని పిలువబడేవారు.

కొంతకాలమైన పిమ్మట యీ పట్టుశాలీలు జైమిని మహర్షి నాశ్రయించి తత్త్వజ్ఞానోపదేశమును పొంది, జీప హింసను విసర్జించిరి. అట్లు అత్మజ్ఞానమును పొందిన వారిలో"శాలిహోత్రుడు" అనువాడు ముఖ్యుడు. అతని సంతతివారందరు తమ పట్టుశాలి కులమునకు శాలి హోత్రుడు మూలపురుఘుడని అందురు. మరికొందరు వస్త్రనిర్మాణపద్ధతిని అనగా , నేతవృత్తిని తెలియజేసిన భావనహర్షియే పట్టుశాలి కులమునకు మూలపురుఘుడని అందురు.కనుక, కొందరు భావనమహర్షియే పట్టుశాలి కులమునకు మూలపురుఘుడనియు, మరికొందరు శాలిహోతుడే పట్టుశాలి కులమునకు మూలపురుఘుడనియు అందురు.ఎవరెట్లు భావించినను భావనమహర్షియు, శాలిహోతుడును బ్రహ్మ జ్ఞాన సంపన్నులే. లోకములో మొట్టమొదట రాజులు సూర్యవంశ-చంద్రవంశయులకు చెందినవారు. అయినను యుగములు మారుచున్నప్పుడు సూర్యవంశములో శ్రేష్ఠు డైన ఇక్ష్వాకుని సంతతివారు ఇక్ష్వాక వంశజులనియు, రఘువు సంతతివారు రఘువంశజులనియు కకుత్స సంతితివారు కాకుత్సవంశజులనియు వాసికెక్కిరి. చంద్ర వంశపు రాజులలో కురువు అను రాజశ్రేష్ఠుని సంతతి వారు కౌరవులనియు, పాండురాజు సంతతివారు పాండవు లనియు, యదువు అను రాజుయొక్క సంతతివారు యాదవులనియు చెప్పబడునట్లు పురాణములవలన తెలియు చున్నది. మనకు వస్త్రనిర్మానిర్మాణపద్ధతిని నేర్పినది భావన మహర్షి; మనకు ఆత్మజ్ఞానము తెలియజేసినది జైమిని మహర్షి.

జైమినిమహర్షి శిష్యులలో అగ్రేసరుడైన శాలిహోత్రుని సంతతివారము మేమని కొందరు పట్టుశాలీలు అను చున్నట్లు నా కవితాగురువులైన శ్రీ మాడుగుల వేంకట సూర్య ప్రసాదరావు కవిగారు శాలిహోత్రునిగురించి ఒకా నోకప్పుడు నాతో చెప్పియుండిరి. ఇప్పటికిని బొంతల కోడూరు-పొందూరు వగైరా గ్రామాలలో నేతవృత్తిగల మన పట్టుశాలీలు భావనమహర్షి పండుగను ప్రతి సంవ త్సరం చేయుచున్నారు.

ఏకార్యమైనను సాధించుటకు సంఘీభావబలము అవస రము. కనుక, లోకమున అనేక సంఘములు వెలసినవి. అందులో మన పట్టుశాలి జాతీయ సంఘమొకటి. మనమందరము నిస్స్వార్థబుద్ధితో పరోపకార మనస్సుతో వ్యవహరిస్తూ, కులసంక్షేమమునకై పాటుపడుట శ్రేయో దాయకమని యెంచి, సంఘమునకు పట్టుదలతో , ఏకీభావ ముతో నడిపించుట మన కర్తవ్యము.

– దండా నరసింహాకవి.

## ఆత్మవిమర్శకు పురిగొల్పే గీతాగానం

ఒక ప్రఖ్యాత సైంటిస్ట్ మీద భగవద్గీత వ్యక్తిగతంగా ఏవిధంగా ప్రభావం చూపిందో తెలిపే ప్రస్తావన ఇది. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌కి సహచరుడుగా అణ్వస్త్రాన్ని రూపొందించడంలో పాల్గొన్న ప్రతిభాశాలి అతడు. అతడే రాబర్ట్ ఓపెన్‌హీమర్. ఆధ్యాత్మిక అంశాల మీద, గుహ్యమైన అంశాల మీద ఎంతో కుతూహలం అయన చైతన్యంలో సహజంగా స్థిరపడింది. నైతిక విలువలను, ధార్మిక జీవనశైలిని నరనరంలో నింపుకున్న వ్యక్తి ఆయన. ఆ అంశాలను జీవితంలో అన్వయం చేసుకోకపోతే ముక్తి లేదనీ, జీవితం సర్వనాశనమైపోయినట్లేననీ అన్నది ఆయన జీవితం సారాంశంగా తేల్చిన విషయం. వ్యక్తిత్వ విలువలను పరిశోధించి, ప్రయోగం దిశగా తీసుకెళ్లే ప్రయత్నంలోనే భగవద్గీతతో ఆయనకు పరిచయం కలిగింది.

మన దేశంలో చాలి మంది గీతని చదవాలంటే మాతృభాషలోనో లేదంటే ఇంగ్లీషులోనో చదువుతాం. కానీ, ఈ ప్రతిభాశాలి అమూల్యమైన గీతని దాని మూల భాష అయిన సంస్కృతంలోనే చదవాలని తీర్మానించుకున్నాడు. పంతం పట్టి, సంస్కృతంలో ఉద్దండ పండితుడైన ఓ అమెరికా వాసి వద్ద సంస్కృతం నేర్చుకున్నాడు. భాష మీద గట్టిపట్టు సంపాదించాడు. "దేవ భాషని నేర్చుకుంటుంటే ఎంతో ఆనందం కలిగింది" అని పరవశించాడు. తన తండ్రికి కూడా ఆ భాష పట్ల అభిమానం కలిగేలా చేశాడు. విష్ణు వాహనమైన 'గరుడ' అనే పేరుని, తన కారుకి పెట్టుకున్నాడు. భగవద్గీత వ్యక్తపరచిన భావాలు ఆయన జీవితంలో పదుగుపేకల్లా ఇమిడాయి, "అద్భుతమైన జీవనశైలికి గీత ఆలంబనం" అని ఆయన ప్రకటించాడు. భగవద్గీత ఓ "మార్వెలస్ టెక్ట్స్" అని మురిసిపోయాడు. "ప్రపంచవ్యాప్తంగా మనకు తెలిసిన భాషలన్నింటిలో కనిపించే తాత్త్విక గ్రంథాలన్నింటిలోకి గీత అత్యుత్తమ గ్రంథం" అని నిర్ద్వంద్వంగా నిర్ణయించాడు ఓపెన్‌హీమర్.

జీవిత గమనంలో క్రమశిక్షణ, కార్యాచరణ (డిసిప్లిన్ అండ్ వర్క్) మౌలికమైనవి అని తేల్చుకున్నాడాయన. "క్రమశిక్షణ ద్వారానే ప్రశాంతి వస్తుంది. ఈ క్రమశిక్షణ జీవితంలో ఎదురయ్యే ప్రమాదాల నుంచి మనని రక్షిస్తుంది. దీనిలో వైరాగ్యం (డిటాచ్‌మెంట్) కీలకమైనది" అని గ్రహించాడు. "అనాసక్తతని వర్జించడమే జీవిత లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశాడు. గీతపట్ల ఆకర్షణ, గీతకు అన్వయం చేయాలన్న తపన ఆయనలో కలగడానికి కారణం కర్మయోగ సిద్ధాంతం. ద్వంద్వ, క్లిష్ట జగత్తులో కర్మ సిద్ధాంతమే 'జీవన శైలి'కి విలువలను సమన్వయం చేసేదని ఆయన వాదించాడు.

అయితే, ప్రగాఢమైన పథకం ఉన్నా, దానిని 'వాస్తవం'గా పరిణతి చెందించాలన్న విశ్వాసం అంత తేలిగ్గా స్థిరపడదని కూడా ఆయన అనుభవం. స్థిరత్వాన్ని నిభాయించడం అంత తేలిక కాదు. ఇది ఆయనకు అవగతమైనా, తప్పటడుగులు తప్పకపోయినా గీతపట్ల అభిరుచిని, ఆ దారిలోనే నడవడాన్ని ఆయన జీవిత పర్యంతం వదలలేదు. దీనిని "అభిమానపూర్వకమైన అనుసరణ"గా ఆయన అభివర్ణించాడు. ఇది కర్మయోగం. చేయడం కర్తవ్యం. ఫలితం సందిగ్ధం. మనం గ్రహించినా, గ్రహించకపోయినా ఇదే గీతాసారం అన్నాడాయన.

వీటినే విశదపరుస్తూ ఆయన, "కర్తవ్యం, కర్మాచరణం, క్రమశిక్షణ – వీటిని స్థిరంగా, అసందిగ్ధంగా ఆచరించాలి. కర్మఫలప్రాప్తిని ఆశించకూడదు. దాని పరిణామాలను పట్టించుకోకూడదు" అన్నాడు. కొంత కాలం పాటు ఫ్రాయిడ్, మార్క్స్‌ల సిద్ధాంతాలను నిశితంగా పరిశీలించిన ఓపెన్‌హీమర్ ఓ తాత్త్విక అన్వేషకుడుగా మన ముందు నిలుస్తాడు. అయితే, ఆయన ప్రయోగశాలలో శ్రీకృష్ణుడి గీత ఇమిడింది కానీ, తక్కిన మేధావుల వాదాలు దూరంగానే ఉండిపోయాయి. అణ్వస్త్ర విస్ఫోటన జరుగుతుంటే, దూరం నుంచి గమనించిన ఓపెన్‌హీమర్ గీతలో విశ్వరూప సందర్శన ఘట్టంలోని ఓ శ్లోకాన్ని చదువుకున్నాడు. "ఆకాశంలో వేలకొలది సూర్యుల కాంతి ఒక్కసారి వ్యక్తమైనప్పుడు ఆ కాంతి ఎలా ఉంటుందో, అది ఆ మహాత్ముడి కాంతికి సామ్యంగా ఉంది" అని ఆ శ్లోకానికి తాత్పర్యం. గీతలోని శ్లోకాలతో ఆయన అంతగా మమేకమయ్యాడు.

అయితే, అణ్వస్త్ర ప్రయోగం వల్ల ఏ విధంగా చూసినా ఫలితాలు చాలా క్రూరమైనవి. మరి వాటికి జవాబుదారీ ఎవరిది ? "పనిచేయడం వరకే నీ హక్కు వాటి ఫలాల మీద నీకు హక్కు లేదు" అని వాదిస్తే మన యువతరం అంగీకరిస్తుందా? గీతకు ఆచరణాత్మకంగా చక్కటి సమన్వయాలను అందిస్తున్న పూజ్య శ్రీ పరిపూర్ణానంద స్వామి వారి వ్యాఖ్యానాలు మనకు శిరోధార్యాలనడానికి సందేహం అక్కర్లేదు. శాస్త్రవేత్త, మేధావి అయిన ఓపెన్‌హీమర్ ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ, గీతలోని ఓ శ్లోకాన్ని ఉదహరించాడు. దాని తాత్పర్యమిది.. "యుద్ధంలో, అరణ్యంలో, పర్వత సానువుల్లో, ప్రబలమైన చీకటి సముద్రంలో, బాణాల, ఈటెల పరంపర మధ్య, నిద్రలో, అయోమయంలో, అవమానభరిత సందర్భాలలో మనిషికి అక్కరకు వచ్చేవి అతడు చేసినా పుణ్యకార్యాలే."తన కర్మబందాన్ని తాను సమర్థించుకుంటూ కూచోకుండా, ఓపెన్‌హీమర్ ఎంత చక్కని సమాధానమిచ్చాడో కదా! అందుకే ఓపెన్‌హీమర్ లాంటి వారిని అభిమానిద్దాం, స్వామీజీ వంటి వారిని అనుసరిద్దాం!

**"పనిచేయడం వరకే నీ హక్కు. వాటి ఫలాల మీద నీకు హక్కు లేదు"**
**"అనాసక్తతని వర్జించడమే జీవిత లక్ష్యం".**

– ఆచార్య మ. శివరామ కృష్ణ

## Pattusaliar Mahajana Sangham, Madras-1

### ORIGIN & HISTORY

Pattisaliar cammunity is one of the oldest weavers' communities of South India and the people of this community live mostly in Tamil Nadu, Andhra Pradesh and Karnataka. They have even spreaded over to Maharashtra and Orissa. These people are most background both economically and educationally.

In order to have close touch with the people of our community in different pars of our Mother Land and for betterment of this downtrodden community, our elders in Madras City assembled at No. 2/50, Shunmugharoyan Street, Madras-1 on 22-8-1947 and formed a Sangham in the of the community. The huge gathering of 230 persons in the first meeting was a Land Mark in the history of the Sangham. It was even the stepping stone for the uplift of the people of the community. The keen interest and enthusiasm shown by our elders was indeed praiseworthy and unforgettable. They named the Sangham as 'Arya Patasali Mahajana sangham'.

The Governing Body immediately framed Rules & Regulations and Bye laws by their strenuous work and even registered the Sangham. The main motto of the Sangham was to afford educational facilities to the poor boys and girls and to conduct Adults educational classes not only to the community people but also for contributing themselves generously and liberally for the noble cause. A Reading Room and a Library was also opened for the public. With the help of the funds so collected the due to insufficient funds and lack of accommodation in particular.

To fulfil our cherished aims and to implement all our programmes, the young generation of the later fifties started a league by name 'PATASALI YOUTHS LEAGUE' under the presidentship of Sri G. Kulasekharam, an enthusiastic youth at that time, who inspired many of our youngsters to come forward for the noble cause.

A Reading Room and Library was opened and tuition classes were conducted for the poor School children besides distributing Free Text Books and Note Books to them. To raise sufficient funds the League encouraged Fine Arts and many Benefits Dramatic Performances were stagged during sixties by the members only.

A Part from the social activities a 'Devotional Wing' of our members has been rendering religious services through our 'THIRUVENGADAMUDAYAN BHAKTHA JANA SABH' founded as back as 1923 by our elder devotees and gifted musicians with a main motive of retaining the gold spiritual traditions of our by arranging Bhajans, religious discourses etc., at Mangammal Jane, Madras-1 before the Shrine of Lord Venkateswara, THE ALMIGHTY who has witnessing the activities of our people for more the half a century.

The Sabha organises 'Brindavan Festival' during October November every year and the festival lasts for more the 15 days with programmes of Bhajans. Upanyasams, Kalakshepams, Musica Performance, dramas, variety entertainments etc., and it ends with the celebration of Gandhiji's Jayanthi and poor feeding in grand scale. The above festival has been in vogue over decades ever since the inception of the Sabha.

The Sabha is affiliated with our parent Sangham and the present Governing Body is mestly responsible for the renovation of the Temple and its imposement.

In all respects he has proved himself as the best choice fo the post of President of the Sangham. He is just running forty and though young in age he is big in heart and wise as an aged man.

With his initial financial assistance only we have arranged this charitable show lo achieve our subjects and fulfil the long cherished desire of our community to construct a 'KALYANAMANDAPAM'.

Above al with the blessings of the Almighty PATTUSALIAR MAHAJANA SANGHAM is marching on....

**- A.N. Janakiram, B.Sc. H.D.C.,**

## REQUEST YOUR CO-OPERATION!

**OUR ELDERS:** They led India, Fed India, and Taught India. They are the ones who shaped history .They now need our care and support. They need to be encouraged to continue their service to the society are concern and much deserved respect will be only a small tribute to the efforts made by them for creating a better world for the generations follow. We are publishing the essays written earlier by our elders regarding the welfare of our community from this month on wards

We request our Kulabandhus in Orissa, Tamilnadu , Karnataka and Maharashtra to extend their full support and cooperation to our monthly journal " Pattu Jyothi" and send detailed reportson the welfare activities under taken by the units promptly.

**-Allamsetti Satyannarayana, Honorary Editor.**

## VIDYA NIDHI

Srikakulam District Pattusali Sangham, under the Chairman ship of Sri Jallepalli Gurudhara Rao, proposes to raise one Crore Vidya Nidhi to help poor Kulabandhus for the purpose of higher studies. Mandal meetings are being held to discuss various aspects. **- A.Hari Babu, General Secertary.**

## A GREAT SOUL PASSED AWAY

ALLAMSETTY JAGANNATH the gem of our caste is no more among us……

Born in 1924 in the village of Kukudakhandi of Ganjam District, Odisha, he was the 1945 1st batch student of Brundaban Vidya Pitha, Hinjilikatu. At that time matriculation was conducted by Utkal University, Bhubaneswar which was established in 1943. So he was the first batch matriculate of the University. In 1949 after completion of Graduation he joined as teacher in the same school and in 1953 he passed BEd from Radhanath Training College, Cuttack. In 1962 he completed Post Graduation in Economics with diploma from the famous Ravenshaw College, Cuttack.

Date of Publishing : 06-08-15
Date of Posting : 07-08-15

After completing 14 years of service there, he returned to his native village to join as 1st Head Master of the then newly established school in 1964. He worked incessantly for 20 years strengthening the school and then retired. Even after his retirement he was again invited as Head Master of the newly founded Makarjhole High School where he worked for another 8 years and then completely retired.

He was famous as a principled, disciplined, sober, noble and kind hearted person. During his long sojourn as an educationist he became a Man making machine. Countless students have succeeded in their lives occupying key and respectable positions in the State and country. For his contributions he had also received innumerable felicitations, certificates, medals from reputed institutions and persons of high profile.

He was an exemplary character of our caste and was felicitated at the Silver jubilee celebrations of Bhubaneswar Pattusalli Welfare Association, Bhubaneswar in 2003 together with doyens like Sri A. Satyanarayana, then president of Akhila Bharatiya Pattusalli Samkhyema Sangham & Editor of Pattujyothi; Sri P. Krishna Murthy, Pandia the reputed personality of our caste in Odisha.

On his sad demise on 30.05.2015, Bhubaneswar Pattusalli Welfare Association deeply mourns his death and prays the almighty for a peaceful rest of this noble soul in His heavenly abode.

**- Allamsetty Apparao Patro, Secretary**

## APPEAL

We appeal to all the community members to give donations generously to our Sangham to do more activities. The donations can be made by DD / Cheque in favour of **AKHILA BHARATHA PATTUSALI SAMKSHEMA SANGHAM** payable at Hyderabad to the following address: ABPSS, G-4, Diamond Towers, S.D.Road, Secunderabad - 500003




**Postal Regn. No.H/SD/297/15-18** **RNI Regn. No.70432/1998**

**Owned Printed & Published by J. MURALIDHARA RAO, President For AKILA BHARATA PATTUSALI SANKSHEMA SANGAM**
**Designed and Printed by at RAMESH GRAPHICS, R.P. Road, Secunderabad - 500 003.**
**Chief Editor : CA A. KESAVA RAO, Cell : 9849062077**

**BOOK-POST**

From :
**PATTU JYOTHI**
G-5, Diamond Towers, S.D. Road,
Beside Belson Taj Hotel,
Secunderabad - 500 003.
Ph : 040 - 27815222